డిసెంబర్ 27, 2005

ఆర్‌బిఐ/2005-06/241

ఆపిసిడి. పిఎల్ఎన్ఎఫ్. బిసి. నం. 56/06.02.31/2005-06

అన్ని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల

ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్‌లకు

(ఆర్ఆర్‌బిలు మరియు ఎల్ఎబిలతో కలిపి)

ఆర్యా,

**స్వల్ప రుణాల ఖాతాలను ఒకేసారి పరిష్కరించే పథకం**

**మరియు తాజాగా రుణాలను పొందే అర్హత**

చిన్నతరహా రుణగ్రస్తులకు బ్యాంకులలో వారి యొక్క ఎన్‌పిఎ ఖాతాలను పరిష్కరించుకొని, తాజాగా రుణ సదుపాయాన్ని పొందే అర్హతను సంపాదించుకోవడానికి, ఒక అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో అన్ని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులకు (ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు లోకల్ ఏరియా బ్యాంకులతో కలిపి) అసలు మొత్తం రూ. 25,000/-లు లేదా అంతకంటే తక్కువగా ఉండి తేది సెప్టెంబరు 30, 2005 సంవత్సరం నాటికి సందేహాస్పద మరియు నష్టపూరిత ఆస్తులుగా పరిగణింపబడిన రుణాలను ఒకే విడతలో పరిష్కరించుకోగలిగిన ఒక సులభ సాధ్యమైన పద్ధతిని కల్పించవలసిందిగా సూచించడమైనది.

2. ప్రభుత్వ సౌజన్యంతో కల్పింపబడిన పథకాల కింద మంజూరు చేసిన రుణాల విషయంలో, బ్యాంకులు తమ రాష్ట్రాలకు సంబందించి ఎస్ఎల్‌బిసి చేత రూపొందించబడిన విధానాన్ని అనుసరించి, ప్రత్యేకంగా మార్గదర్శకాలను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది.

3. ఈ విధానం మోసపూరిత లావాదేవీలకు, అధికార దుర్వినియోగానికి సంబంధించిన నియంత్రణకు ఉద్దేశింపబడినది కాదు.

4. ఈ విధానంలో ఖాతాలను పరిష్కరించుకొన్న రుణగ్రస్తులు తాజా రుణాలను పొందడానికి పూర్తి అర్హులుగా పరిగణింపబడతారు.

5. పై విషయాన్ని అమలుపరచే విషయంలో తగిన చర్యలను ప్రారంభించడానికి గాను తగిన పథకం/పథకాలను బ్యాంకులు రూపొందించుకోవలసి ఉంటుంది.

6. దయచేసి అందినట్లుగా తెలియపరచండి.

మీ విధేయుడు

(జి. శ్రీనివాసన్)

చీఫ్ జనరల్ మేనేజర్